షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 16 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 16 October 2024 PAGES : 8 PRICE : 5/-



## సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ..
- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని
- ఈ నెలాఖరు లోపు నామినేటెడ్, కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులు భర్తీ
- తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, అధిష్ఠానం పెద్దలు నిర్ణయం తీసుకుంటారు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

## దేశ ప్రజల ప్రయోజనానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

# ఒక వేదిక

- దేశ భవిష్యత్తు కోసం ఇకపై కార్యాలయం వేదికగా ప్రణాళికలు
- ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం..
- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- అంత ఘన చరిత్ర ఉన్న ఈ పార్టీ దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం పాటు పడింది
- కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉంది
- ఆ పార్టీ ఏ స్వార్థం లేకుండా దేశం కోసం పని చేసింది
- ఇన్నేళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోంది



న్యూఢిల్లీ

కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉందని.. ఆ పార్టీ ఏ స్వార్థం లేకుండా దేశం కోసం పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంత ఘన చరిత్ర ఉన్న ఈ పార్టీ దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం పాటు పడిందని ఆయన గుర్తు చేశారు. ఇన్నేళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ అగ్రనేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నిన్న కాకుండా మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయని గుర్తు చేశారు. అలాగే ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఇకపై ఈ కార్యాలయం వేదికగా ప్రణాళికలు రచించబోతున్నామని జోస్యం చెప్పారు. - మిగతా3లో



## దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణం

- వాయుసేన అమ్ములపొదిలోకి మూడు యుద్ధ నౌకలు..
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ
- నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది
- రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి ప్రారంభించాం
- ఇవన్నీ భారత్ లో తయారైనవే
- వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది



## కాంగ్రెస్ కొత్త కార్యాలయం ప్రారంభం

- ఈ కొత్త భవనానికి ఇందిరాగాంధీ భవన్ అనే పేరు
- అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా కొత్త కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ
- భవనం నిర్మాణం పూర్తి కావడానికి 15 ఏళ్లు పట్టడం విశేషం.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ



- ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్..
- కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్
- కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైంది
- కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదు

## మెట్ పల్లిలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సబ్ రిజిస్టార్ ఆసిఫొద్దిన్

షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 15

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి లంచం తీసుకుంటున్న సబ్ రిజిస్టార్ ఆసిఫొద్దిన్ ను ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఈ మేరకు ఏసీబీ డిఎస్పి వి వి రమణ మూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు మెట్ పల్లి పట్టణంలోని సాయిరాం కాలని లోని 266 గజాల స్థలంలో మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్టార్ ఆసిఫొద్దిన్ పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా మొదటి విడతలో 5000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు బాధితుడు జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణు తన 266 గజాలు స్థలం ను మార్ట్ గేజ్ చేయడానికి సబ్ రిజిస్టార్ ను సంప్రదించగా 10000 రూపాయల లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించారు సబ్ రిజిస్టార్ ఆసిఫొద్దిన్ అటెండర్ బానోతు రవి కుమార్ డాక్యుమెంట్



అసిస్టెంట్ రైటర్, ఆర్మూర్ రవి లను అదుపులోకి తీసుకున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు

## వ్యూహాలు... ప్రతి వ్యూహాలు

- బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడినా.. ఆ పార్టీ వ్యూహాల ముందు.. అధికార కాంగ్రెస్ ప్లాన్స్ ఫెయిల్ అవుతున్నాయి.
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపాలన్న రేవంత్‌రెడ్డి ఎత్తులు ఫలించకపోగా, చోటామోటా నాయకులను కూడా జైల్లో పెట్టలేకపోతున్నారు
- తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఎత్తులు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాల ముందు చిత్తవుతున్నాయి.
- గత పాలకులు చేసిన ఒక్క అవినీతిని కూడా నిరూపించలేకపోతున్నారు.

హైదరాబాద్

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆధిపత్య పోరు ఆగడం లేదు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడినా.. ఆ పార్టీ వ్యూహాల ముందు.. అధికార కాంగ్రెస్ ప్లాన్స్ ఫెయిల్ అవుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపాలన్న రేవంత్‌రెడ్డి ఎత్తులు ఫలించకపోగా, చోటామోటా నాయకులను కూడా జైల్లో పెట్టలేకపోతున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఎత్తులు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాల ముందు చిత్తవుతున్నాయి. తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటి నుంచి ఆరోపిస్తూనే ఉన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. సీఎంగా ఉన్నారు. కానీ, గత పాలకులు చేసిన ఒక్క అవినీతిని కూడా - మిగతా3లో

షణ్ముఖ వెలుగు వార్త కథనానికి స్పందన

## అయ్యా మా గోస చూడండి



షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 15

అక్టోబరు 11 2024 నాడు ప్రచురించిన అయ్యా మా గోస చూడండి అనే వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు చేసినందుకు వార్డు ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేసినా శాశ్వత మరమ్మత్తులు చేసి రుణం తీర్చుకోండి అని మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు



వెలుగు

అయ్యా మా గోస చూడండి

www.shanmukhavelugu.com

12 Oct 2024 - Page 3

ఈ వార్త ప్రచురించిన షణ్ముఖ వెలుగు యాజమాన్యానికి మరియు విలేఖరి బాశెట్టి హరీష్ కు ఫోన్ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణం

**ముంబై :** భారత వాయుసేన అమ్ములపొదిలోకి మరో మూడు యుద్ధనౌకలు వచ్చి చేరాయి. అధునాతన ఐఎన్ఎస్ సూరత్ ఐఎన్ఎస్ నీలగిరి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ యుద్ధనౌకలను ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అనంతరం మూడు నౌకలను జాతికి అంకితం చేశారు. ఇలా ఒకేసారి మూడు యుద్ధ నౌకలను ప్రారంభించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. వీటి రాకతో నేవీ బలం పెరుగనుంది. ఈ యుద్ధ నౌకలు భారత సైన్యానికి మరింత శక్తినిస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణరంగంలో మేకిన్ ఇండియా ఆవిష్కృతమవుతోందన్నారు. ప్రపంచంలో బలమైనశక్తిగా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు. దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణమన్నారు.

**యుద్ధనౌకల విశేషాలు..**

ఐఎన్ఎస్ సూరత్.. ఇది పీ15%దీ% గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేసిన నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డిస్ట్రాయర్ వార్‌షిప్‌లలో ఒకటి. దీనిని 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇందులో అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్ ప్యాకేజీలు, అధునాతన నెట్‌వర్క్-సెంట్రిక్ సామర్థ్యాలు ఉన్నాయి. ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్ట్ మొదటి నౌక. దీనిని శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో



ఇండియన్ నేవీకి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. సముద్రంలో ఎక్కువసేపు ఉండటం దీని సామర్థ్యం. అలాగే ఇందులో అధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇది తరువాతి తరం స్వదేశీ యుద్ధనౌకలను సూచిస్తుంది.

ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 స్కార్పెన్ ప్రాజెక్టులో భాగంగా రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. జలాంతర్గామి నిర్మాణంలో ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ భాగస్వామ్యమైంది. సముద్ర భద్రతలో ఈ యుద్ధనౌక కీలకం కానున్నది.

# అమృత స్నానం.. పోటెత్తిన భక్తజనం

**లక్నో :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో ప్రపంచంలోనే అతిపెద్ద అధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా సోమవారం ఉదయం పుష్య పూర్ణిమ స్నానంతో మొదలైంది. పన్నెండేళ్లకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా 45 రోజులు పాటు కొనసాగనుంది. తొలిరోజు సాయంత్రం 6గంటల వరకు 1.65కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. అయితే, కుంభమేళాలో రెండోరోజు అమృత స్నానం కోసం భక్తులు పోటెత్తారు. కుంభమేళాలో మొదటి అమృత స్నానం మకర సంక్రాంతి శుభసందర్భంగా జరగనుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో తెల్లవారు జామునుంచే గంగా, యమున, అంతర్వాహినిగా భావించే సరస్వతి నదుల త్రివేణి సంగమంలో సనాతన ధర్మంలోని 13 అఖాడాలకు చెందిన సాధువులు, రుషులు ఇవాళ పవిత్ర స్నానం ఆచరిస్తున్నారు. సనాతన ధర్మంలోని 13 అఖాడాల క్రమాన్ని మహా కుంభమేళా పరిపాలన విభాగం ఖరారు చేసింది. ప్రతి అఖాడాకు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు సమయాన్ని షెడ్యూల్ చేశారు.శ్రీ పంచాయతీ అఖరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఖారా తొలుత అమృత స్నానం చేశారు. రెండు అఖరాలు ఉదయం 5.15 గంటలకు శిబిరం నుంచి బయలుదేరి 6.15గంటలకు ఘాట్ వద్దకు చేరుకున్నారు. 40 నిమిషాల పాటు వీరు పవిత్ర స్నానాలు చేశారు. అనంతరం 6.55 గంటలకు ఘాట్ నుంచి బయలుదేరి వెళ్లిపోయారు. ఆ తరువాత శ్రీ తపోనిధి



పంచాయతీ, శ్రీ నిరంజని అఖారా మరియు శ్రీ పంచాయతీ అఖారా ఆనంద్ ఉదయం 7.05 గంటలకు ఘాట్ వద్దకు చేరుకున్నారు. రెండు అఖారాలకు చెందిన నాగ సాధువులు 40 నిమిషాల పాటు పవిత్ర సంగమంలో అమృత స్నానం చేశారు. ఇలా.. వారికి కేటాయించిన సమయం ప్రకారం అఖారాలు ఘాట్ వద్దకు చేరుకొని పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు.యూపీ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ ట్విటర్ ఖాతాలో మహాకుంభ మేళాలో మంగళవారం తెల్లవారు జామున తీసిన కొన్ని ఫొటోలను షేర్ చేశారు. ఇది మన సనాతన సంస్కృతి మరియు విశ్వాసానికి సజీవ రూపం అని రాశారు. మకర సంక్రాంతి సందర్భంగా మహాకుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద మొదటి అమృత స్నానం ఆచరించి పుణ్యం పొందిన భక్తులందరికీ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ కొత్త కార్యాలయం ప్రారంభం

**న్యూఢిల్లీ :** గత 47 ఏళ్లుగా దేశ రాజధాని ఢిల్లీలోని 24 అక్బర్ రోడ్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం చరిత్ర నేటితో ముగిసింది. కాంగ్రెస్ పార్టీ తన కొత్త జాతీయ కార్యాలయాన్ని కోట్లా రోడ్ లోని 9-ఏ ప్లాట్ వద్ద నిర్మించిన ఇందిరాగాంధీ భవన్ లో ప్రారంభించింది. ఈ కొత్త కార్యాలయం ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి సుమారు 400 మంది హాజరయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సంలో జాతీయ జెండా ఆవిష్కరించి, వందీ మాతరం గీతాన్ని ఆలపించారు.

కొత్త కార్యాలయం ప్రత్యేకతలు

ఈ కొత్త భవనానికి ఇందిరాగాంధీ భవన్ అనే పేరు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఇందిరాగాంధీ స్థానం ఎంతో విశిష్టమైందని నాయకులు గుర్తుచేసుకున్నారు. 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ పరిపాలనా, వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మితమైంది.

అంతస్తుల కేటాయింపు

ఐదో అంతస్తులో మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ప్రత్యేక కార్యాలయాలు.

నాలుగో అంతస్తు: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల కోసం.

మూడో అంతస్తు: రాష్ట్ర ఇంచార్జుల కోసం.

రెండో అంతస్తు: ఏఐసీసీ కార్యదర్శులకు కేటాయించారు.

పైగా కొత్త కార్యాలయంలో మీడియా ప్రతినిధులకు గ్రౌండ్ ఫ్లోర్ వరకే అనుమతి ఉంది. బిజేపీ ప్రధాన కార్యాలయంలో కూడా ఇలాంటి విధానమే ఉండడం గమనార్హం.

కొత్త కార్యాలయం నిర్మాణం వెనుక కారణాలు

2005-2006లో, సుప్రీంకోర్టు ఒక కీలక ఆదేశం జారీ చేసింది. రాజకీయ పార్టీలు తమ కార్యాలయాలను ప్రభుత్వ



భవనాల్లో కలిగి ఉండకూడదని నిర్దేశించింది. ఆ తరువాత, కాంగ్రెస్ పార్టీ 2009లో కొత్త కార్యాలయం నిర్మాణం చేయాలని భావించింది. అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా కొత్త కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరిగింది. అయితే భవనం నిర్మాణం పూర్తి కావడానికి 15 ఏళ్లు పట్టడం విశేషం.కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ రాజధాని ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లో నిర్మితమైంది. ఇది భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయానికి కేవలం కొద్ది దూరంలోనే ఉంది.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల చరిత్ర**

24 అక్బర్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ పాత కార్యాలయం 1978 నుంచి జనవరి 15, 2025 వరకు వరకు కొనసాగింది. 1977లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత, అప్పటి రాజ్యసభ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక), తన అధికారిక నివాసాన్ని కాంగ్రెస్ పార్టీకి తాత్కాలిక కార్యాలయంగా అందించారు. ఈ కార్యాలయంలో ఉన్నప్పుడే.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విజయాలు అందాయి. కానీ గత 10 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసింది..

విజయాలు: 1980, 1984, 1991, 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది.

పరాజయాలు: 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుస పరాజయాలు.

**ఇందిరాగాంధీ భవన్: కొత్త అధ్యాయం**

ఈ కొత్త కార్యాలయం కాంగ్రెస్ పార్టీకి ప్రేరణగా నిలుస్తుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నూతన కార్యాలయం ప్రారంభంతో, పార్టీ కార్యకలాపాలను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇందిరా భవన్ ప్రారంభంతో, కాంగ్రెస్ పార్టీ తన చరిత్రలో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. 24 అక్బర్ రోడ్ లోని విజయాల గౌరవాన్ని గుర్తుంచుకుంటూనే, ఈ కొత్త భవనం కొత్త విజయాలకు వేదిక కావాలని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ

**న్యూఢిల్లీ:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ




వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

## ఈడీ విచారణకు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాపై ఈడీ విచారణకు హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. మార్చిలో అరెస్ట్ అయిన 56 ఏళ్ల రాజకీయ నాయకుడిపై ప్రత్యేక మనీ లాండరింగ్ ప్రివెన్షన్ యాక్ట్ (ఖఓఒం) కోర్టు ముందు ఫెడరల్ ఏజెన్సీ గత సంవత్సరం ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌పై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ జరపడానికి అవసరమైన అనుమతిని హోంమంత్రిత్వ శాఖ ఇటీవల మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది.కేజ్రీవాల్‌ను వ్యక్తిగతంగానే కాకుండా ఆయన రాజకీయ పార్టీ ఆప్ జాతీయ కన్వీనర్‌గా కూడా నిందితుడిగా చేర్చారు. ఢిల్లీ ఎక్సైజ్ "స్కామ్"కి "ప్రధాన సూత్రధారి, కీలక కుట్రదారు" అని మాజీ ముఖ్యమంత్రిని ఈడీ అభివర్ణించింది. రాష్ట్ర మంత్రి, ఆప్ నాయకులు, ఇతరులతో కలిసి ఆయన పనిచేశారని ఆరోపించింది.ఆప్ ఒక రాజకీయ పార్టీ కాబట్టి, భారతదేశ పౌరుల సంఘం లేదా సంస్థగా నిర్వచించవచ్చని, అందువల్ల దీనిని ఖఓఒం సెక్షన్ 70లో పేర్కొన్నట్టుగా "కంపెనీ"గా వర్గీకరించవచ్చని ఈడీ గతంలో పేర్కొంది.'నేరం జరిగిన సమయంలో కేజ్రీవాల్ ఆప్‌కి బాధ్యత వహిస్తున్నందున, ఆయన, అలాగే ఆయన పార్టీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద పేర్కొన్న నేరాలకు దోషులుగా పరిగణనలోకి వస్తారు. విచారణ, శిక్షకు గురవుతారు' అని ఈడీ పేర్కొంది.2021-22 సంవత్సరానికి ఢిల్లీ ప్రభుత్వ లిక్కర్ పాలసీని రూపొందించడంలో, అమలు చేయడంలో అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించినది ఈ ఎక్సైజ్ కేసు. తరువాత ఈ పాలసీని రద్దు చేశారు. ఆరోపణలపై అఃఎ విచారణకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎ ఐ సక్సేనా సిఫారసు చేశారు. తదనంతరం, ఈడీ ఖఓఒం కింద కేసు నమోదు చేసింది.2022 ఆగస్టు 17న నమోదు చేసిన సీబీఐ ఈఎఫ్ఐను పరిగణనలోకి తీసుకుని, ఈడీ 2022 ఆగస్టు 22న ఆరోపణలను పరిశోధించడానికి మనీలాండరింగ్ కేసును దాఖలు చేసింది.

## దాచనక్కర్లేదు.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో అసలు నిజం బయటపడింది..

**బీజేపీ చీఫ్ జేపీ నడ్డా ఫైర్**

కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆ పార్టీ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్‌ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు.. ఇటీవల మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్,



బీజేపీపై విమర్శలు గుప్పించారు.. రాజ్యాంగాన్ని కించపరిచేలా.. దేశ స్వాతంత్రపోరాటాన్ని అవమానపరిచేలా భగవత్ మాట్లాడారనీ మండిపడ్డారు. రాజ్యాంగం పునాదుల మీద దేశప్రజలతో కాంగ్రెస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ఈ క్రమంలోనే.. ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు.. దేశంతోనూ పోరాడుతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో దుమారం రేపాయి.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. " మన భావజాలం ఆర్ఎస్ఎస్ భావజాలం వలె వేల సంవత్సరాల నాటిది.. అది వేల సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో పోరాడుతూనే ఉంది. మనం.. న్యాయమైన పోరాటం చేస్తున్నామని అనుకోవద్దు. ఇందులో ఎలాంటి న్యాయమూ లేదు. బిజెపి లేదా ఆర్ఎస్ఎస్ అనే రాజకీయ సంస్థతో పోరాడుతున్నామని మీరు విశ్వసిస్తే, ఏమి జరుగుతుందో మీకు అర్థం కాదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మన దేశంలోని ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పుడు మనం బీజేపీ, ఆర్ఎస్ఎస్ తోపాటు.. భారత రాష్ట్రంతో పోరాడుతున్నాం." అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీపైనే కాకుండా భారత రాష్ట్రంపై కూడా పోరాడుతోందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది..ఆ పార్టీ నేత అమిత్ మాల్వియా రాహుల్ వీడియోని %శ%లో షేర్ చేశారు. రాహుల్ ఇప్పుడు భారత రాజ్యానికి వ్యతిరేకంగా బహిరంగంగా యుద్ధం ప్రకటిస్తున్నారని ఆయన రాశారు. అదే సమయంలో, కాంగ్రెస్ అసలు నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశారని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.

**జేపీ నడ్డా ఫైర్..**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'ఇకపై దాచాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్‌లోని అసహ్యకరమైన నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశాడు. తాను భారత రాష్ట్రంపై పోరాడుతున్నానని.. దేశానికి తెలిసిన విషయాన్ని స్పష్టంగా చెప్పినందుకు రాహుల్ గాంధీని నేను అభినందిస్తున్నాను.. రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండి పడ్డారు.

## మహిళల్లో దాగి ఉన్న కలను

# బయటకు తీసే ప్రయత్నం చేసిన స్టార్ యూత్ సభ్యులు

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ ప్రతినిధి జనవరి 15:** కమలా పూర్ మండల కేంద్రం లోని పనగట్ల ప్రాంతం లో స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి ముఖ్య అతిథిగా హాజరైన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ బాబు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న కలను బయటికి తీసే ప్రయత్నం చేసిన స్టార్ యూత్ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ లు, మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మగవారికి చాలా రకాలుగా ఆటలు ఉంటాయని కానీ మహిళల్లో ఉత్సాహాన్ని నింపి పండగ వాతావరణం నెలకొల్పే విధంగా ముగ్గుల పోటీ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వృద్ధులు విద్యార్థినులు, చిన్న పిల్లలు వేసిన ముగ్గులను చూసి ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించాలని ఆయన స్టార్ యూత్ కి సూచించారు. అనంతరం ముగ్గుల పోటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి బైరి



వైష్ణవి ( డ్రెస్సింగ్ టేబుల్ ) ద్వితీయ బహుమతి చెనుమల్ల నవ్య శ్రీ (కూలర్ ) తృతీయ బహుమతి కొంతం ప్రత్యుష ( డిన్నర్ సెట్ ) ఈ కార్యక్రమంలో కమలా పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి శ్రీనివాస్ రావు, పోడేటి బిక్షపతి,బొల్లం రాజిరెడ్డి, రాం చందర్ మాజీ సర్పంచ్ లు , మాట్ల రవీందర్, కేత్తే రవి, స్టార్ యూత్ అధ్యక్షులు కొంతం క్రాంతి కుమార్, మరియు సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## కేతన పల్లి మున్సిపాలిటీ ఆర్ ఆర్ నగర్ లో ముగ్గుల పోటీలు




**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 15:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేతన పల్లి మున్సిపాలిటీ 9 వ వార్డు ఆర్ ఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు .ఇందులో కాలనీకి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా మొదటి బహుమతిని కవిత, శ్వేత లు రెండవ బహుమతి కె. ప్రత్యూష భాగ్య లక్ష్మి లు మూడవ బహుమతి సునైన లక్ష్మి లు నాలుగవ బహుమతి ఎం హాసిని రెడ్డి సహస్ర లు సంయుక్తంగా గెలుచుకున్నారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమానికి బహుమతుల దాతలు యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి మరియు శారద ట్రేడర్లు ఆర్ అర్ నగర్ ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి, శ్రీ ఉషోదయ డైరెక్టర్ ఎస్ సత్యనారాయణ, ఆర్ ఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఇ.కనకయ్య. సెక్రటరీ ఆర్ కృష్ణమూర్తి, ట్రెజరర్ సతీష్ కుమార్ లతో పాటు కమిటీ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలి





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 15:** ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీ ధర్ సహాయక వాహన తనిఖీ అధికారి పృథ్వి రాజ్ వర్మ లు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల కు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై అటు డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లాలో సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీ ధర్ సహాయక వాహన తనిఖీ అధికారి పృథ్వి రాజ్ వర్మ లు ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ఆటో యూనియన్ డ్రైవర్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీ ధర్ సహాయక వాహన తనిఖీ అధికారి పృథ్వి రాజు వర్మ లు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించక పోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఎల్లారెడ్డి పేటలో గత 30 సంవత్సరాలుగా అటు యూనియన్ నిర్వహిస్తున్నారని సుమారు 200 ఆటోల వరకు ఉన్నాయని ట్రాఫిక్ నిబంధన ప్రకారమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఎక్కువమందిని ఎక్కించుకోకూడదని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రశాంత్, సంజన మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు కట్టెల బాబు ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల బాలయ్య ఆటో యూనియన్ ప్రతినిధులు నర్రా మల్లారెడ్డి, గడ్డం శ్రీనివాస్ పాముల భాస్కర్ గౌడ్ కదిరే చంద్రయ్య, కంచర్ల మల్లారెడ్డి, సోమారపు అంజయ్య,రేండ్ల దేవయ్య, లింబాద్రి , ఎస్.కె అబ్దుల్ హుస్సేన్,ముష్కం శ్రీనివాస్ పర్శరాములు గౌడ్,ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19 న మహబూబాబాద్ ఏఐకేఎంఎస్ విలీన సభ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 15:** ఈనెల 19 న మహబూబాబాద్ లో జరుగు ఏఐకేఎంఎస్ రెండు సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పని చేస్తున్న రెండు ఏఐకేఎంఎస్ జిల్లా కార్య వర్గాల సమావేశాన్ని బుధవారం మామిడాల సోమయ్య అధ్యక్షతన ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన సభకు ఏఐకేఎంఎస్ శ్రేణులు రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా కళ్లెపు అడవయ్య ప్రధాన కార్యదర్శిగా బేజాడి కుమార్ ఉపాధ్యక్షులుగా చిరబోయిన రాజయ్య మామిడాల బాల మల్లేష్ సహాయ కార్యదర్శులుగా పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి మాలోత్ మోతీలాల్. కోశాధికారిగా బర్మ బాబు కార్యవర్గ సభ్యులుగా తమ్మడి అంజయ్య మందడి అమరేందర్ రెడ్డి గుదే అచ్చయ్య కొమ్మిడి గోపాల్ రెడ్డి చిరబోయిన కొమురయ్య బొమ్మకంటి శ్రీనివాస్ వంగాల నర్సింహారెడ్డి నేరేడు స్వామి కర్రె స్వామి కడకంచి బీరయ్య పుప్పాల సిద్దులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సుభాష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి జనవరి 15** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని సుభాష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు మరియు స్లో బైక్ రేస్ పోటీలను నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని రకరకాల ముగ్గులను వేయడం జరిగింది.అనంతరం స్లో బైక్ రేస్ పోటీలలో యువకులు అత్యధికంగా పాల్గొని వారి ప్రతిభను చూపించడం జరిగింది.పోటీల నిర్వహణ తర్వాత మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు సోప్పరి వెంకటయ్య, బహుమతుల దాతలు,సుభాష్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులను అందజేశారు

## పోలీస్ అధికారులకు సిబ్బంది కి నేడు స్పోర్ట్స్ మీట్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 15:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ కవాతు మైదానంలో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ అధికారులకు, సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపడం కోసం ఈ పోలీస్ వార్షిక స్పోర్ట్ మీట్ -2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

## సాహు మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో మానాయికుంటలో రాష్ట్రస్థాయి గ్రామీణ ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలు




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండలం ప్రతినిధి జనవరి 15**: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాహు మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి గ్రామీణ ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలను కమిటీ అధ్యక్షులు ఎడ్ల హరీష్, బోడ వాసు,చిప్పల పెళ్లి చరణ్, బోడ విష్ణు లు కాంగ్రెస్ నాయకుల సహకారంతో క్రీడలను ప్రారంభించారు. బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ రాచకొండ సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల యువకులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం తోపాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కబడ్డీ నిర్వాహకులు,క్రీడాకారులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలో పార్టీ

# కోసం కష్టపడ్డ వారికి పదవులు



- కార్యకర్తలు బలంగా ఉంటేనే..పార్టీ బలంగా ఉంటుంది
- పదవులంటే బాధ్యతలు- వాటితో మంచి చేయండి
- బీజేపీ నాయకులు బాబు గౌడ్

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 15** :వనపర్తి జిల్లా మదనా పురం మండలం తీన్మాలయాపల్లి గ్రామానికి చెందిన బాబు గౌడ్ కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్త కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి,మండలం మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ లను మండల నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని, మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాల్లో లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్ మెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 15:** మల్లాపూర్ పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బ్యాట్ మెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 24 జట్లు పాల్గొనగా బుధవారం ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించగా గోపిడి రవి ,వీరేంద్ర చారి విజేతలుగా సిరి పూర్ వసంత్ , సాతర్ల రాజమౌళి లు రన్నరప్ గా నిలిచారు.వారికి స్థానిక ఎస్సై కే రాజు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ చిప్ప రాజు,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మల్లయ్య రవీందర్, సత్యం, రాజం , యూత్ సభ్యులు సిరిపురం వినోద్ , అందే సన్నీ , చిప్ప అంజి , కొండవత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సుద్దు అమృత సురేందర్ కు ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 15:** మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామానికి చెందిన సుద్దు అమృత సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా బుధవారం రోజున తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మున్నూరు కాపు సంఘం నాయకులతో కలిసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేట భాస్కర్, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి దెశెట్టి రాజరెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నత్తి రాము, ఎదులాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాయావతి పుట్టినరోజు వేడుకలు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 15:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల కోశాధికారి రాముడు ఆధ్వర్యంలో కుమారి మాయావతి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు మహిళ మాయావతి అని,ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజల ఆశాజ్యోతి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ నాగేష్ ,బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు బీసన్న, దయాకర్, శ్రీరాములు,క్రాంతి కుమార్, వికాస్, పవన్ ,కిరణ్ రాజ్, శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటు హర్షణీయం

**బిజెపి సీనియర్ నాయకులు అరె రమేష్**



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి జనవరి 15 :**తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయటం హర్షనీయమని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అరె రమేష్ అన్నారు. బుధవారం రమేష్ మాట్లాడుతు గతంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్ పర్యటన లో భాగంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం తో కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, సంక్రాంతి సందర్భంగా మంగళవారం ప్రారంభించటం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమం తోపాటు పసుపు రైతులకు బోర్డు ఏర్పాటుతో రైతులకు పసుపుకు మంచి ధరలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పసుపు బోర్డు సంబరాలు జరుపుకుంటామని,పసుపు బోర్డు ఏర్పాటు కు సహకరించిన కేంద్ర,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇబ్రహీం పట్నం మండలంలోని గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సాంప్రదాయబద్ధంగా అలరించిన ఆట పాటలు**

**పలుచోట్ల యువకులకు టోర్నమెంట్లు**

**ఇళ్ళ ముందు కనువిందు చేసిన రంగవల్లులు**





**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి జనవరి 15:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్ వేముల కుర్తి ఫకీరు కొండాపూర్, బర్దిపూర్, మూల రాంపూర్ ఏర్దండి, కోమటి కొండాపూర్, వర్షకొండ, ఇబ్రహీం పట్నం, అమ్మకపేట్, డబ్బా ,ఎర్రపూర్ గ్రామాలలో మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో వేడుకలు ఘనంగా జరిగాయి

ఈ సందర్భంగా సంస్కృతి సాంప్రదాయాలను ఆచరిస్తూ గోదూర్ గ్రామంలో చిన్నారులు కు యువజన సంఘాలు ఆటాపాట నిర్వహించాయి. పలు గ్రామాల్లో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. భోగి,మకర సంక్రాంతి, కనుమ సందర్భంగా మహిళలు తమ ఇంటి ముందు వాకిళ్లలో చక్కటి ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టారు. పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన చిన్ననాటి మిత్రులు




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 15:** ఈనెల 11 వ తారీకు ధర్మపురి నుండి జగిత్యాల వచ్చే రహదారి తక్కళ్లపల్లి గ్రామ శివారులో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని కొండాపూర్ గ్రామానికి చెందిన దయ్యాల వంశీకృష్ణ మరణించగా అతని జ్ఞాపకార్థం కొండాపూర్ గ్రామానికి చెందిన అతని చిన్ననాటి స్నేహితులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన టీం కు మొదటి బహుమతి 2016 రూపాయలు రన్నర్ అప్ కు 1016 రూపాయలు అందజేశారు చిన్ననాటి మిత్రులు తమ మిత్రుడు లేడు అనే ఆలోచన రాకుండా ఉండాలంటే మిత్రులు ఒత్తిడికి గురి కావద్దని మిత్రులు ఆటలపై దృష్టి పెట్టి జీవితంలో ముందుకు ఎదగాలని దయ్యాల వంశీ కృష్ణ మిత్రులు అన్నారు

## జాతీయ రోడ్డు భద్రతా

# మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు






**జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 15** :జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి బుధవారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 01 నుండి 31 వరకు నెలరోజుల పాటు జరగనున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపరాదని ప్రతి వాహనదారుడు రోడ్డుపై వెళ్ళేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని త్రిబుల్ రైడింగ్ చేయరాదని కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్టును ధరించాలని ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లను సరి చూసుకొని వారి వెంట ఉంచుకోవాలని అలా కాదని ఎవరైనా రోడ్డు భద్రతలను పాటించని యెడల వారిపై తగిన చర్యలు తీసుకొని చలాన్లు వేస్తామని వారిపై కేసులు నమోదు చేస్తామని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి విలేకరుల సమావేశంలో తెలిపారు



## పసుపు బోర్డు ఏర్పాటు వెనుకాల

# మాజీ ఎంపీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృషి ఎంతో ఉంది

**– జె.డి సుమన్, బి ఆర్ ఎస్ నేత**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 15 :**పసుపు బోర్డు ఏర్పాటు అంశం పై గత 10 ఏండ్లలో నిజామాబాద్ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృషి ఎంతో ఉందని హైకోర్టు అడ్వకేట్, బిఆర్ఎస్ నాయకులు జె.డి సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు కై కవిత ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ల బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లడం, పసుపు పండించే రాష్ట్రాల సిఎం లతో కేంద్రానికి లెటర్ లు ఇప్పించడం,పార్లమెంట్ లో పలుమార్లు ప్రస్తావించడం, పసుపు బోర్డు ఏర్పాటు అంశాన్ని జాతీయ స్థాయిలో తీసుకెళ్లడం మరియు మద్దతు ధర కోసం హైదరాబాద్ లో పార్క్ హయాత్ లో జరిగిన సమావేశం కు రైతులను తీసుకెళ్లి కేంద్రం నుండి వచ్చిన బృందానికి వివరించడంలో ఆమె కృషి ఎంతో ఉందని అన్నారు. కేంద్రం నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చాలాసార్లు అన్నారని, మొత్తానికి ఇప్పటికి ప్రకటించడం శుభపరిణామం అన్నారు. అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్నారని అయితే బోర్డు ప్రకటించడమే కాదు దానికి తగినన్ని నిధులు ఇవ్వాలని అలాగే పసుపుకు మద్దతు ధర లేదని పసుపుకు మద్దతు ధర వచ్చేలా గా ఈ బోర్డు ప్రయత్నం చేయాలన్నారు. దీంతో పాటు జీడి, కొబ్బరి, కాఫీ బోర్డు లు, ఆయా పంటల ధరలు తగ్గినప్పుడు అవే స్వయంగా పంటను కొని అంతర్జాతీయ మార్కెట్లోకి ఎగుమతి చేసే పరిస్థితి ఉందని పసుపు విషయంలో ఈ బోర్డు కూడా అలా చేస్తే మంచిదని దీంతో పాటుగా పరిశోధన మరింత పెంచి రైతుకు ఉపయోగ పడాలని సూచించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు కూడా. 2022–23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నులతో ప్రపంచంలో మూడింట రెండో వంతు పసుపు భారత్ ఉత్పత్తి చేయగా, పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారత్ కు 62% వాటా ఉందని, 2022–23లో భారత్ నుంచి వివిధ దేశాలకు 1.534 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయన్నారు. అయితే ఈ పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో మాత్రం రాజకీయ కోణం ఉందని, బి ఆర్ఎస్ పార్టీ ఆడిగితేనో లేక కవిత అడిగితే మేము పసుపు బోర్డు ఇవ్వాలా అనే ఉద్దేశ్యంతోనే ఇన్ని రోజులు ఇవ్వలేదని అన్నారు.కానీ కవిత నిజాయితీగా చేసిన పోరాటం కృషి గొప్పది అని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు లో జాప్యం అయినా రాజకీయ కోణం ఉన్నా ఇప్పటికైనా ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు



## హుజురాబాద్ ఎమ్మెల్యే

# పాడి కౌశిక్ రెడ్డి కాదు పాడు కౌశిక్ రెడ్డి

**మాజీ ఎంపిటిసి మసాలా రామస్వామి**



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ప్రతినిధి జనవరి 15 :** హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాదు పాడు కౌశిక్ రెడ్డి అని తనుగుల మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి అన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి చేస్తున్న చర్యలను చూస్తే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న ప్రజలు తలదించుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. ఇవాళ ఈ పాడు కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి హుజురాబాద్ ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు దళిత బంధు ప్రవేశ పెట్టినప్పుడు అందులో నేను కూడా వన్ అఫ్ ది డైరెక్టర్ ను ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి నేను కలెక్టర్ తో అందరం కూర్చొని దళిత బంధు ను పైలట్ ప్రాజెక్టు కింద దళితులకు అందించడం జరిగిందని అన్నారు. మొన్న వచ్చిన ఎన్నికల్లో కౌశిక్ రెడ్డికి ఓట్లు పడతయో పడయో అనే ఉద్దేశ్యం కొద్ది అప్పుడు ఎస్సీ కార్పొరేషన్ ఈడీని సెలవుల్లో పంపించి ఈ దళిత బందు ను సెకండ్ విడత ఆపించింది నువ్వు కాదా కౌశిక్ రెడ్డి అని ప్రశ్నించారు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో నీ పాత్ర టిఆర్ఎస్ ఎదుగుదలలో రాష్ట్ర అభివృద్ధిలో నీ పాత్ర ఏంటి కౌశిక్ రెడ్డి, అని మండిపడ్డారు. ఈ దళిత బందు పైలెట్ ప్రాజెక్టు అనేది ఈటల రాజీనామా వల్ల మాత్రమే వచ్చింది అని ఈ హుజురాబాద్ దళిత ప్రజలకు దళిత బంధు అనే పథకం వచ్చింది అన్నారు. ఈ దళిత బంధు పథకాన్ని అప్పుడున్న ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా ఇంప్లిమెంట్ చేస్తుంటే ఈ కౌశిక్ రెడ్డి తన స్వార్థం కోసం ఈ దళిత బందు ను ఆపుదల చేయించి, అప్పుడున్న ఎన్నికలలో నేను చచ్చిపోతా ఆ చంటి బిడ్డను అతని భార్యను చంపుతా అని బ్లాక్ మెయిల్ చేసి, ఓట్లు వేయించుకుంది నువ్వు కాదా కౌశిక్ రెడ్డి అని గుర్తు చేశారు కానీ నువ్వు చేస్తున్నది ఏంటి కౌశిక్ రెడ్డి.. హుజురాబాద్ ప్రాంతాన్ని అల్లకల్లోలం చేస్తున్నావ్ జిల్లా కేంద్రంలో ముగ్గురు మంత్రులు ముగ్గురు కలెక్టర్ల ఆధ్వర్యంలో అభివృద్ధిపై సమీక్షా సమావేశం జరుగుతుంటే అందులో నీ ప్రజలకు నీ ప్రాంతానికి నియోజకవర్గానికి ఏమి కావాలో అడగకుండా జిల్లా కేంద్రం నడి బొడ్డున హుజురాబాద్ పరువు తీసి, హుజురాబాద్ అస్తిత్వాన్ని దెబ్బ కొడుతున్నావు అని అన్నారు. ఆ రోజున తెలంగాణ ఉద్యమకారులను ప్రజలను కొట్టిన చరిత్ర నీది కాదా, అని వివరించారు. దళితుల మీద ప్రేమే ఉంటే, నువ్వు కూడా రాజీనామా చెయ్, రెండో విడత దళిత బంధు వస్తుంది, అని వివరించారు. ఒకవేళ రాకపోతే కాంగ్రెస్ కార్యకర్తలుగా ముఖ్యమంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తామని, దళిత బంధు వచ్చేదాకా పోరాడుతామని, వివరించారు. ఈరోజు నా హుజురాబాద్ లో చిన్న పిల్లవాడు కూడా నిన్ను చూస్తే, నవ్వుకునే పరిస్థితి వచ్చింది కౌశిక్ రెడ్డి అని అన్నారు. పిచ్చి లేసినట్టుగా, ఆగమాగం చేస్తున్నావు అని మండిపడ్డారు. దళిత ప్రజలారా,దళిత సోదరులారా, ఆలోచించండి, ప్రజల మీద ప్రేమ లేని కౌశిక్ రెడ్డి తో, తిరగకండి, ప్రజల మీద నిజమైన ప్రేమే ఉంటే, ఈటెల రాజేందర్ రాజీనామా చేస్తే వచ్చిన అభివృద్ధి నిధులు, మన దళిత బంధు, మళ్లీ కౌశిక్ రెడ్డి రాజీనామా తో సెకండ్ విడత దళిత బంధు, నియోజకవర్గ అభివృద్ధి కి చాలా నిధులు వస్తాయి, ఆలోచన చేయండి అని తెలిపారు. కౌశిక్ రెడ్డి దళితుల పట్ల హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పట్ల హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామనే ఉద్దేశమే గనుక నీకు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. వాసాల రామస్వామి తో పాటు కాంగ్రెస్ నాయకులు చిలివేరి రాజమౌళి, మేక మల్ల వెంకటేష్, రాచపల్లి సాగర్, రాచపల్లి గణేష్, కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కమలా పూర్ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం







**షణ్ముఖ వెలుగు న్యూస్ కమలా పూర్ మండలం ప్రతినిధి జనవరి 15:** కమలా పూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది.ఏం పని చేయాలో అర్థం కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాక్కులు చివాకులు పేలిస్తే యూత్ కాంగ్రెస్ ఊరుకోదని హుజురాబాద్ నియోజకవర్గం బి ఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో హుజూరాబాద్ నియోజకవర్గం మోసం చేసి ఇదే కమలా పూర్ చౌరస్తాలో నన్ను గెలిపిస్తే 1000 కోట్లు తీసుకొస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోతున్నానని తీవ్ర మనస్థాపానికి గురై.. చలికాలం కుక్కలకు ఎర్రి లేసినట్టుగా హుజురాబాద్ ప్రతిష్టను యావత్ రాష్ట్ర వ్యాప్తంగా దిగజార్చే విధంగా చేస్తున్న ఈ ఎర్రి కుక్క కౌశిక్ రెడ్డి నీ హుజురాబాద్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎక్కడ తిరుగనివ్వమని హెచ్చరిస్తూ, తక్షణమే ఇలాంటి పిచ్చి మాటలు మానుకొని తాను ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బి ఆర్ఎస్ కార్యకర్తలు సైతం మా నాయకుడికి పిచ్చి లేసిందా అని అయోమయ పరిస్థితిలో ఉన్నారు కార్యకర్తలు అడిగిన పనులకు ఏం చెప్పాలో తెలియక ఇలాంటి పిచ్చి కూతలు కోస్తే ఊరుకోబోమని హెచ్చరిస్తూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సజ్జు మహ్మద్. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్. అసెంబ్లీ కార్యదర్శ ఆడెపు శ్రీకాంత్. యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దూడ శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్. ప్రధాన కార్యదర్శి గలిబ్ నవీన్. పాక అనిల్. పుల్ల వెంకటేష్. కార్యదర్శులు మొగిలిచర్ల శ్రీనివాస్ . ఎండి ఆసిఫ్. మిల్కూరి అరవింద్. రాజేష్. మనోజ్ .పుల్ల శోభన్. తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం



**హైదరాబాద్ :** నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ.. కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపూరి అరవింద్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్పందించారు. ఆ క్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాకుండా.. ఒక రైతుగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా.. పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేశానని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానివని స్పష్టం చేశారు.

1983 నుంచి నేటి వరకు తన రాజకీయ జీవితం తెరచిన పుస్తకమన్నారు. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద తాను మోకరిల్లింది లేదు... ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నదని తెలిపారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా అని స్పష్టం చేశారు. ఆ నాడు నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుంచి నేడు రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్‌లో పని చేసినా, ఏ హోదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప తనకు మరో ఎజెండా అయితే లేదన్నారు.

చంద్రబాబు నాయుడు కావచ్చు... చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కావచ్చు.. రాజకీయంగా, సిద్ధాంత పరంగా తనతో విభేదించవచ్చు కానీ.. ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల తన కమిట్‌మెంట్‌ను ప్రశ్నించ లేదని వివరించారు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే తన అభిమతంగా పని చేశానని చెప్పారు. తనను పార్టీలో చేర్చుకోండి, టికెట్ ఇవ్వండి, పదవి ఇవ్వండంటూ ఈ 40 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఏనాడు, ఎవరిని అడిగింది లేదని తెలిపారు. తన వల్ల సమాజానికి మంచి జరుగుతుంది, తన పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుందని విశ్వసించి ఆయా పార్టీల నేతలను తనను కోరుకున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆదరించారు తప్ప... తాను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదని స్పష్టం చేశారు.

ఈ తన రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ.. తెలంగాణ రాష్ట్రంలో కానీ.. ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో తన గుర్తులు కనిపిస్తాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో తన పాత్ర, తన శ్రమ ఉంటుందని తెలిపారు. మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవేనని ఈ లేఖలో గుర్తు చేశారు. ఆ సమయంలో మీ నాన్నగారు ఉన్నారు కానీ.. మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా తనకు తెలియదన్నారు. స్వర్గీయ పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో తన పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిదంటూ ఎంపీ దర్మపూరి అరవింద్‌కు హితవు పలికారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలోనున్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా.. వాటి మంజూరులో, నిర్మాణంలో తన ప్రయత్నంతోపాటు ప్రమేయం సైతం ఉందని స్పష్టం చేశారు. మీరు పార్టీలో కేంద్ర మంత్రులుగా పని చేసిన, చేస్తున్న శ్రీ నితిన్ గడ్కరి గారిని, శ్రీ కిషన్ రెడ్డి గారిని అడిగితే తన పాత్ర, ప్రమేయం గురించి వారే వివరిస్తారన్నారు. ముఖ్యమంత్రులు ఎవరైనా, వారి సహకారం తీసుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పని చేశానని స్పష్టం చేశారు. జైకా నిధులతో %యా==% ప్రారంభించడం వెనుక తన పాత్ర ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) తన ప్రమేయం లేకుండా జరిగింది లేదన్నారు.

మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి తానిక్కడ ప్రస్తావించ లేదని.. ఎందుకంటే ఆ సమయంలో తాను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తాజాగా తాను వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం తన బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తూ వచ్చానని తెలిపారు. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపానని.. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించ లేదు. అయినా రైతుల ప్రయోజనాల దృష్ట్యా తాము సంయమనం పాటించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని గతంలోనే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి సైతం మీరు ప్రస్తావించారని.. ఇది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశమని.. అయినా మంత్రివర్గ సభ్యుడిగా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడి.. ఏం చేయాలి.. ఎలా చేయాలో అది చేస్తామని ఈ లేఖ ద్వారా ఎంపీ దర్మపురి అరవింద్‌కు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో.. స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావని తాను భావిస్తున్నానన్నారు. రెండు పర్యాయాలు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదని ఎంపీ అరవింద్‌కు సూచించారు. పరిపక్వత లేని మాటలు మాట్లడకుండా, కొద్దిగా సహనంతో, రాజకీయ పరిజ్ఞానంతో మాట్లాడితే బాగుంటుందని ఆయనకు హితవు పలుకుతున్నానన్నారు. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నానని.. వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# కరీంనగర్ లో కాలువకు గండి..

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతం అయింది. ఈనెల ఒకటి నుంచి సాగునీటిని విడుదల చేస్తున్న అధికారులు కాలువలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. మిడ్ మానేర్ నుంచి రైట్ సైడ్ కెనాల్ కు 250 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆ నీరు తోటపల్లి రిజర్వాయర్ నుంచి మానకొండూర్ హుస్నాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుంది. తిమ్మాపూర్ మండలం పీచుపల్లి నుంచి మానకొండూరు మండలం చెంజర్ల వరకు ఉన్న ఉపకాలువకు నీటిని విడుదల చేశారు. మెట్టప్రాంతమైన చివరి ఆయకట్టు చెంజర్లకు సాగునీరు అందాలంటే కాస్త ఎక్కువ నీరు వదిలారు. దీంతో మన్నెంపల్లి వద్ద తెల్లవారుజామున వరద ఉధృతికి గండి పడింది. వెంటనే గ్రామస్థులు అధికారులకు సమాచారం అందించగా కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు.కాలువకు గండి పడంతో వరద నీరు మన్నెంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ముంచెత్తింది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. పండగ పూట పిండివంటలు చేసుకునేందుకు సిద్ధమైన ఎస్సీ కాలనీ వాసులు కాలువ నీరు ఇళ్లలోకి చేరడంతో సామాగ్రి తడిసి ముద్దయింది. పంట పొలాలు నీటమునగాయి. కాలువ గండితో పంట నష్టంతో పాటు ఇంట్లో సామాను తడిసి పండుగ పుట ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఎస్సీ కాలనీ వాసులతోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మన్నెంపల్లి వద్ద కాలువకు గండి పడడం ఇది నాలుగోసారి. గతంలో గండి పడ్డప్పుడు గ్రామస్తుల ఆందోళనకు దిగి ఇక ముందు గండి పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా మట్టి పోసి వదిలేశారు. కాలువ పక్కన గుట్ట ఉండడంతో వరద నీరు పోయేందుకు అక్కడ డిపి ఏర్పాటు చేశారు. కాలువ లో వరద ఉధృతి ఎక్కువగా ఉండడం... మట్టితో పోసిన కట్ట కావడంతో గండి పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి కాంక్రీట్ తో కట్టను నిర్మించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం సీసీ తో కట్ట నిర్మించిన తర్వాతే కాలువకు నీటిని విడుదల చేయాలని మాజీ సర్పంచ్ అంజయ్య తో పాటు గ్రామస్తులు కోరుతున్నారుకాలువ గండిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. గ్రామస్తులకు ఫోన్ చేసి కాలువ గండితో ప్రజలు పడ్డ ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని సహాయక చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ గండి పడ్డ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కాలువ గండితో వరద నీరు పోటెత్తి ఇళ్ళలోకి నీళ్ళు చేరిన బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి నష్టపోయిన వారికి తగిన పరిహారం చెల్లించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి ఫోన్ చేసి కాలువ గండితో గ్రామస్తులు రైతుల ఇబ్బందులు పడకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి సంజయ్ కోరారు. కాలువకు నీటిని నిలిపి వేసిన ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనుల్లో నిమగ్నమయ్యారు.

## లంచగొండి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్న ఏసీబీ అధికారులు

**ఏసీబీ కి చిక్కిన మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి 15:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీలోని 266 గజాల స్థలాన్ని మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాండ్ చేయగా మొదటి విడతలో రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. బాధితుడు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణుగా తెలిసింది. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవి లను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలను మీడియా ఎదుట వెల్లడించనున్నట్లు ఏసీబీ అధికారుల ద్వారా తెలిసింది. అయితే మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ అధికారుల దాడులతో జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ దాడుల అంశం చర్చనీయాంశంగా మారింది


## సగర ఉప్పర సంఘం మహాదేవ్ పూర్ మండల కమిటీ ఎన్నిక




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 15:** మహాదేవ్ పూర్ మండల సగర ఉప్పర సంఘం నూతన కమిటీని మంగళవారం రోజున జిల్లా సగర ఉప్పర అడ్ హక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ళ కుమారస్వామి మరియు జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంజాల రమేష్, రాజన్న, శ్రీధర్, సుధాకర్ ల ఆధ్వర్యంలో జూకంటి సురేష్ ను మండల ఉప్పర సగర సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సురేష్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించి అధ్యక్షునిగా ఎన్నుకున్న అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు అందరి సలహాలు సూచనలతో ముందుకు పోతానని సగర ఉప్పర సంఘం కృషికి ఎల్లవేళలా నా వంతు కృషి చేస్తానని అన్నారుఈ కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా పోలంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జూకంటి రాజేందర్, కోశాధికారిగా జూకొంటి సందీప్ కుమార్ ఉపాధ్యక్షుడిగా కుడు పాక కృష్ణ గంటి కిరణ్ సంయుక్త కార్యదర్శిగా ఆయిలి సాంబమూర్తి, పోతుల రాకేష్, ప్రచార కార్యదర్శిగా మస్క రాజశేఖర్ నియమితులయ్యారు.

## తండ్రి సౌదీలో.. కుమారుడు ఆసుపత్రిలో

**బోన్ మారో మార్పిడి దాతను సౌదీ నుంచి రప్పించాలి**







Honorable Chief Minister of Telangana
Subject: Repatriation of Mr. Kukkala Chinna Bheemaiah from Saudi Arabia. Need his urgent presence for a bone marrow transplant to his son in India.
Respected Sir
(Mrs. Kukkala Ganga Laxmi)

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 15:** జగిత్యాల పట్టణం 29 వ వార్డు కు చెందిన కుక్కల చిన్న భీమయ్య వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలోని దమ్మామ్ లో అక్రమ నివాసి గా చిక్కుకుపోయారు. అతని కుమారుడు సునీల్ బోన్ మారో (ఎముక మూలుగు) వ్యాధితో ఆసుపత్రి పాలయ్యాడు. బోన్ మారో మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్య ను సౌదీ నుంచి రప్పించాలని అతని భార్య గంగ లక్ష్మి కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీం రెడ్డి సహాయంతో సీఎం ఏ. రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. చికిత్సకు కావలసిన డబ్బు కోసం తమ ఇల్లు అమ్మడానికి కూడా భీమయ్య ఇండియాకు రావలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. సౌదీ లో ఉన్న సామజిక సేవకులు గాజుల నరేష్ స్థానిక అధికారులతో పాటు రియాద్ లో ఉన్న ఇండియన్ ఎంబసీ తో సమన్వయం చేస్తున్నారు.

## సుప్రీంకోర్టులోనూ కేటీఆర్‌కి నో రిలీఫ్..

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనం ఎదుట.. తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు ముకుల్ రోహత్గి. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోందని.. ఈ సమయంలో కేసు కొట్టివేత తగదని కోర్టుకు చెప్పారు. కానీ.. ప్రొసీజర్ ఉల్లంఘన జరిగి ఉండొచ్చు తప్ప.. కేటీఆర్ ఎక్కడా ఆర్థిక లబ్ధి పొందలేదని, పాలసీ డెసిషన్‌ని మాత్రమే అమలు చేశారని వాదించారు డిఫెన్స్ లాయర్. రాజకీయ ప్రోద్బలంతో ప్రత్యర్థులు పెట్టిన కేసు కనుక.. కొట్టివేసి తమ క్లయింట్‌కు రిలాక్సేషన్ ఇవ్వాలని వేడుకున్నారు కేటీఆర్ తరఫు అడ్వొకేట్. కానీ.. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకునే ప్రసక్తే లేదని, లోతైన విచారణ జరగాల్సిందేనని తేల్చేసింది సుప్రీంకోర్టు. అవసరమైతే మళ్లీ హైకోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వాలన్న కేటీఆర్ వినతిని కూడా తిరస్కరించింది. తనపై నమోదైన ఏని కొట్టేయాలంటూ వేసిన క్వాష్ పిటిషన్‌ను విధిలేని పరిస్థితుల్లో కేటీఆర్ వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది. దీంతో.. కేసును డిస్మిస్ చేస్తున్నట్టు స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఆవిధంగా కేటీఆర్ క్వాష్ పిటిషన్ ఎపిసోడ్ అడ్డం తిరిగింది.

ఇదిలా ఉంటే.. రేపు ఉదయం 11 గంటలకు కేటీఆర్ ఈడీ విచారణకు కాబోతున్నారు. ఇప్పటికే ఏ2, ఏ3లుగా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని కూడా విచారించింది ఈడీ. వాళ్లిచ్చిన వాంగ్మూలాల ఆధారంగా కేటీఆర్‌ని ప్రశ్నించబోతోంది ఈడీ. ఏసీబీ విచారణ సమయంలో తనతో పాటు అడ్వొకేట్‌ను అనుమతించాలని కోర్టుకెక్కారు



# మెగా హీరోకి తప్పని పైరసీ కష్టాలు

## లోకల్ ఛానల్‌లో ప్రసారం అయిన 'గేమ్ ఛేంజర్'


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం చ%ఋజమష్త్రవజఱఅవమ్ఝ% అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికీ మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకొచ్చాడు.

# 50 ఏండ్లు పూర్తి చేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

## నాగార్జున స్పెషల్ వీడియో

టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్‌ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్టులు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.






# '90స్ మిడిల్ క్లాస్ బయోపిక్'కి సీక్వెల్

గత ఏడాది చ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం చ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హాసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

# సంక్రాంతి సందర్భంగా విజువల్ వండర్ "కుంభస్థలం" టైటిల్ పోస్టర్ విడుదల !!!

ఏకెఎస్ ఫిలిమ్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం కుంభస్థలం. రాకీ శర్మన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, అజార్ షైక్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ ఘోష్, అర్చన, దివి, బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్, బలగం సంజయ్, చిత్రం శ్రీను, వెంకటేష్ ముమ్మిడి, వినోద్ కుమార్ ఆల్వ, దిల్ రమేష్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. డివైన్ మైతలజికల్ జానర్ లో తెరకెక్కుతున్న కుంభస్థలం సినిమా టైటిల్ పోస్టర్ ను సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేశారు. దాదాపు సగం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఏప్రిల్ లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పుణె, ముంబై, అలీ బాగ్, మహాభళేశ్వర్, హైదరాబాద్ లలో అందమైన లొకేషన్స్ లో ఈ మూవీని షూట్ చెయ్యడం జరిగింది. గ్రాఫిక్స్, యానిమేషన్స్ , విఎఫ్ఎక్స్ ఈ సినిమాలో ప్రధానంగా హైలెట్ కాబోతున్నాయి. అందుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత అజార్ షేక్ నిర్మిస్తున్నారు. ఎమ్ ఎల్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు శిరీష్ ప్రసాద్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రాకీ శర్మన్ కుంభస్థలం సినిమాను విజువల్ వండర్ గా ఈ మూవీని చిత్రీకరిస్తున్నారు. త్వరలో ఈ మూవీ ఫస్ట్ లుక్ ను త్వరలో విడుదల చేయబోతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఈ సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.






పొంగల్ స్పెషల్..

# రజినీకాంత్ 'జైలర్ 2' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్  తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన ఈ టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com